## 'మెదక్' జిల్లా తూప్రాన్‌లో శ్వేత విప్లవానికి నాంది



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 05 అక్టోబరు, 2026 | పేజీలు :08


## సిద్దిపేట జిల్లా ఖ్యాతీ ఎల్లలు దాటేలా పదేళ్ల పండుగ

* జిల్లా ఏర్పాటుతో సాధించిన ప్రగతిని భవిష్యత్ తరాలకు అందించాలి
* జిల్లా సంస్కృతి,సంప్రదాయం ఉట్టిపడేలా వేడుకగా నిర్వహిద్దాం: మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఖ్యాతి... కీర్తి ఎల్లలు దాటేల ఘనంగా వేడుకగా నిర్వహించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ అసోసియేషన్‌లు, అడ్వకెట్స్, డాక్టర్స్, సిద్దిపేట ప్రముఖలతో పదేళ్ల పండుగపై సన్నాహాక సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. సిద్దిపేట జిల్లా 1983 నుండి నినాదం గానే మిగిలిందని కానీ.. నాడు సిద్దిపేట జిల్లా కావాలని అర్జీ పెట్టిన నాయకుడు కెసిఆర్ అని, తెలంగాణ వచ్చాక తొలి ముఖ్య మంత్రి గా తానే ఆరంభం చేసారని.. 2016 అక్టోబర్ 11 న సిద్దిపేట జిల్లాను ప్రారంబించి చరిత్ర లో సువర్ణధ్యాయాన్ని లిఖించారన్నారు.. సిద్దిపేట జిల్లా, గోదావరి జలాలు, రైలు రాక జిల్లా కేంద్రం ప్రజల ముంగిట్లోకి వచ్చింది, నినాదాలను నిజాలు గా చేసిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు.. సిద్దిపేట జిల్లా రాకముందు ఎన్నో ప్రయాసలు పడ్డామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, జర్నలిస్ట్‌లు వాణిజ్య వ్యాపార ఇలా అన్నీ వర్గాల వారు ఇబ్బం ది పడ్డారని.. అలాంటి సిద్దిపేటను జిల్లా చేసుకోని అద్భుతమైన ప్రగతి సాధించుకున్నామ ని చెప్పారు.. అలాంటి సిద్దిపేట జిల్లా ఈ అక్టోబర్ 11 2026కి పదేళ్లు అవుతున్న సందర్భంగా సిద్దిపేట ఖ్యా తిని ఎల్లలు దాటేల నిర్వహించుకుందామని చెప్పా రు.. ఈ సందర్భంగా వారి అభిప్రాయాల ను అడిగి తెల్సు కు న్నారు.. సిద్దిపేట చరిత్ర, సంస్కృతి, అభివృద్ధి ఇలా అన్ని విషయాలపై పుస్తకాన్ని సావనీరును రూపొందించాలని చెప్పారు. నాటి సిద్దిపేట నేటి సిద్దిపేటపై అద్భుతమైన డా క్యుమెంటరీ రూపొందిచాలని చెప్పారు. ఈ కార్యక్రమా న్ని వైభవంగా వేడుకగా ఒక పండగ చేద్దామని పిలుపునిచ్చారు..ఇవేగాకుండా జి ల్లా ఏర్పాటుతో సాధించిన అభివృద్ధి, సిద్ధించిన సత్ఫలితాలపై జర్నలిస్టులు, కవులు, రచయితలు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపారుల ఆధ్వర్యంలో చర్చావేదికలు అడ్వకేట్లు, వ్యాపారుల ఆధ్వర్యంలో చర్చావేధికలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారు, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ గారు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండు భూపేష్, ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టులు, కవులు, రచయితలు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపార విశ్రాంత ఉద్యోగులు, ప్రయివేట్ స్కూల్స్అసోసియేషన్ లు వివిధ అసోసియేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు..






## నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావట్లే

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి



వివరాలు మెయిన్‌లో...



వివరాలు మెయిన్‌లో...

## వర్షాభావం, విద్యుత్ కోతలతో రైతులు సతమతం



## యునైటెడ్ హాక్ బ్రాండెడ్ మేన్స్ షో రూంను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నగరంలోని ఆర్ఇసి ప్రాంతంలో మహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనిటెడ్ హాక్ బ్రాండెడ్ మేన్స్ ఫ్యాషన్ షో రూంను ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నగరం లో యూనిటెడ్ హాక్ బ్రాండెడ్ మేన్స్ ఫ్యా షన్ షోరూం ను ప్రారంభించడం సంతోషంగా ఉందని యువత కు స రికొత్త డిజైన్ లతో కూడిన బ్రాండెడ్ డ్రెస్ లు ఉన్నాయని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పండుగ వేళ నూతనంగా ప్రారంభించిన వ్యాపార సంస్థలు దినదినాభివృద్ధి చె ందాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబా టు ధరల్లో అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని షోరూమ్ నిర్వాహకులకు సూచించారు. నూతన వ్యాపారాల ద్వారా స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.తమ ఆహ్వానాన్ని మన్నించి షోరూమ్‌ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం షోరూం యజమాని మహ్మద్ గౌస్ మాట్లాడుతూ...యూనిటెడ్ హాక్ బ్రాండెడ్ మేన్స్ ఫ్యాషన్ షో రూంను గత సంవత్సరం నుంచి పర్యవేక్షిస్తూ ఈ షోరూం ను ప్రారంభించడం జరిగిందన్నారు.మొట్ట మొదటి సారిగా వరంగల్ లో స్థాపించడం సంతోషంగా ఉందని ముందు ముందు అన్ని మండలాలలో, జిల్లాలలో యువత కు అన్ని విధాలుగా ఉపయోగపడేలా మా యొక్క యూనిటెడ్ హాక్ బ్రాండెడ్ మేన్స్ ఫ్యాషన్ షోరూం లను ఏర్పాటు చేస్తామని అన్నారు.సరికొత్త డిజైన్ లతో కూడిన బ్రాండెడ్ డ్రెస్ లు ఉన్నాయని, ఈ అవకాశాన్ని యువత, పెద్దలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని వాగుపై ఉన్న మెయిన్ బ్రిడ్జి మొదటి భాగంలో గుంత ప్రమాదకరంగా మారింది. గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు నిర్వహించే ఈ మార్గంలో గుంత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల భద్రత ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిపై ఉన్న గుంతను పూర్తి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మండల వార్డు మెంబర్స్ ఫోరం ఇన్‌చార్జీల నియామకం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు జిల్లా ఫోరం ఇన్‌చార్జి గుండేటి రాంచందర్ సమక్షంలో పాలకుర్తి మండల ఫోరం ఇంచార్జిగా పసులాది ప్రశాంత్, కో ఇంచార్జిగా కోలా లక్ష్మి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వార్డు మెంబర్లు, ఫోరం నాయకులు, ప్రజాప్రతినిధులు నూతన ఇంచార్జీలకు శుభాకాంక్షలు తెలిపారు. వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారం, హక్కులు, గౌరవం కోసం ఐక్యంగా పనిచేస్తామని నూతన ఇంచార్జీలు తెలిపారు.

## అక్రమ బెల్ట్ షాపులు అరికట్టాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో నిరంతరంగా 24 గంటలు అక్రమ మద్యం దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తూ పేదల, అణగారిన వర్గాల జేబులను గుల్ల చేస్తూ వారు అనారోగ్యంపాలై వారి పిల్లలు, భార్యలు అనాథలుగా మారుతున్నారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పాలకుర్తి మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లిబరేషన్ నాయకులు కళింగరాజు మాట్లాడుతూ వెంటనే మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న 25 షాపులపై దాడులు నిర్వహించి బెల్ట్ సాపులను మూయించాల్సిందిగా అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు బాబు, రాజు, రాహుల్, సారయ్య, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా పరమేశ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని ఎల్లంల గ్రామానికి చెందిన సబ్బాని పరమేష్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ పద్మశాలి విభాగం ఉపాధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పద్మశాలి విశాగం జిల్లా అధ్యక్షులు సామల పరమేష్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ దన్వంతి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి పరమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజనులు, అణగారిన వర్గాలకు దక్కని అధికారం

### తెలంగాణ క్రాంతిదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పృథ్వీరాజ్



**ప్రజాపక్షం/ జనగామ :** తెలంగాణ ఏర్పడినా బహుజనులు, అణగారిన వర్గాలకు అధికారం దక్కలేదని తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్వీరాజ్ అన్నారు. ఆదివారం జనగామలోని గ్లోరీ పంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను నిర్మాణం చేయాలనే లక్ష్యంతో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో చర్చా వేదిక జరిగింది. ఈ చర్చావేదికకు కన్నా పరశరాములు అధ్యక్షత వహించగా ప్రేమ్‌చంద్‌నాయక్, శంకర్‌నాయక్, చిన్నబాబు నాయక్ మంగళంపల్లి రాజు లు సమన్వయకర్తలుగా వ్యవహరించగా పృథ్వీరాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బహుజనులంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించునప్పుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశించిన సమసమాజం సాధ్యం అవుతుందన్నారు. పలువురు వక్తలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఎందుకు అవసరం, దాని నిర్మాణం ఎలా ఉండాలి అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చా వేదికలో తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సలహాదారులు రేపల్లె నరోత్తమ సూరి, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు, అఖిల భారత మహాజన సేనా నాయకులు శ్రీనివాస్ యాదవ్, కాళోజీ టివి ప్రతినిధి దాసరి శ్రీనివాస్, డిఎస్పీ ప్రధాన కార్యదర్శి బి దుర్గా ప్రసాద్, టిఎస్ టిటిఎఫ్ ఇస్లావత్ లక్ష్మినాయక్, కల్నన్ బిక్షపతి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, గాంధీ నాయక్, జితేందర్, తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేరిపోతులు కుమార్, జేరిపోతుల ఉపేందర్, రాగళ్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# స్వేరో జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా పృథ్వీరాజు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అక్షరం ఆరోగ్యం ఆర్థికం ల క్ష్యంగా స్వేరోయిజం పనిచేస్తుందని స్వేరో రాష్ట్ర కో కన్వీనర్ గుర్రం నాగరాజు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్ర ంలో మాజీ స్వేరో జిల్లా అధ్యక్షుడు కోడెపాక రమేష్ బాబు ఆధ్వర్యంలో స్వేరో ఆత్మీయ సమ్మేళనం,జిల్లా నూతన క మిటీ ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్వేరో రాష్ట్ర కోకన్వీనర్ గుర్రం నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుర్రం నాగరాజు మాట్లాడుతూ, అక్షరం ఆరోగ్యం ఆర్థికం లక్ష్య ంగా స్వేరో సంస్థ పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గుతున్న కుటుంబాల పిల్లలను విద్య వైపు నడిపించడంతో పాటు వారికి ఆర్థిక భరోసా కల్పించి అభివృద్ధి వైపు తీసుకెళ్లడమే స్వేరో ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోడెపాక రమేష్ బాబు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా స్వేరో ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలతో ఎంతోమంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగారని తెలిపారు. అజీమ్ ప్రేమ్‌జీ, ఢిల్లీ, పాండిచ్చేరి తదితర విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలు కల్పించిన ఘనత స్వేరోకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా స్వేరో గౌరవ అధ్యక్షులుగా మంత్రి రాజబాబు, పసుల భాస్కర్, గుర్రం తిరుపతి, బొడ్డు రాజబాబు వ్యవహరించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పృథ్వీరాజు, ప్రధాన కార్యదర్శిగా మంథని పున్నం చందర్ ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా వినోద్,సుమన్,సురేష్, భవతు రాజుకుమార్, రామస్వామి,అజయ్, మహేష్, రాధాకృష్ణ, రజిని,అనిల్ తదితరులు ఎన్నికయ్యారు.

# ఫొటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడిగా 13వ చింతల రమేష్



**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా 13వ సారి సైతం చింతల రమేష్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 24 సంవత్సరాలుగా అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న రమేష్ ముదిరాజ్ తిరిగి ఆయనే యూనియన్ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయిలో ఉన్న యూనియన్‌ను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ యూనియన్‌గా నిలబెట్టడంలో ఆయన చేసిన కృషి అమోఘమని పలువురు ఫోటోగ్రాఫర్స్ కొనియాడారు. ఆదివారం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఆవరణంలో, చిట్యాల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతల రమేష్, ఉపాధ్యక్షులుగా పోశాల రాజు(బాబా రాజు), ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి అశోక్, కోశాధికారిగా మాచర్ల సంజీవ్, సహాయ కార్యదర్శిగా బయగాని సందీప్, ప్రచార కార్యదర్శిగా గుర్రం తిరుపతి, ప్రత్యేక కమిటీ మెంబర్లుగా పోశాల రాజు, కట్కూరి రాజు, రాజేందర్, రమేష్, సాంబయ్య, కిరణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా గత 24 సంవత్సరాల పాటు చిట్యాల మండలంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతున్న చింతల రమేష్‌ను ఫోటోగ్రాఫర్స్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఫోటోగ్రాఫర్స్ పుల్ల రవితేజ, మెరుగు మహేందర్, సత్యసాయి రాజు, రవి, సతీష్, జూనియర్ ఫోటోగ్రాఫర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్ తల్లి ఇటీవల మరణించగా ఆదివారం దశదినకర్మ కార్యక్రమానికిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ మృతురాలు కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడద్దని వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కోటగిరి సతీష్, జిల్లా మండల నాయకులు వైనాల రవీందర్, పెరుమాళ్ల మొగిలి, దాసరపు సదానందం, కొయ్యల చిరంజీవి, బండ రగోత్తం, తోట సాగర్, కోరె చందు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు, ఇంటింటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్స్ మద్దిరెడ్డి దామోదర్ రెడ్డి, దాసరి పవన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారాపు నరేందర్‌లు కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ సన్నాహక సమావేశం నియోజకవర్గ నాయకులు మేరుగు శివకోటి యాదవ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే 40 రోజుల్లో పట్టభద్రుల ఓటరు నమోదు, ఇంటింటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ ముఖ్య నేతలు షేక్ హుస్సేన్, ఎలబోయిన డేవిడ్, గంగుల రంజిత్, రోడ్డ శ్రీకాంత్, బొబ్బ పృథ్వీరాజ్, ఆకారపు లహరి,మిలాన్, చందా స్రవంతి,మంజుల, రవి, చింతం అజయ్ రత్న, రాపోలు సురేష్, సంతపురి సందీప్, మాదరపు కృష్ణ, రవి వర్మ, బిక్షపతి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జర్నలిస్టుల సమావేశానికి తెలంగాణ ప్రతినిధులు




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** అయోధ్యలో అక్టోబర్ 4, 5వ తేదీలలో నిర్వహిస్తున్న ఎన్‌యూజే ఐ యూనియన్ కౌన్సిల్ సమావేశానికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిదులు హాజరయ్యారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం వృత్తిపరమైన హక్కులపై సమావేశంలో చర్చించారు. ముఖ్య అతిథిగా హాజరైన పంచాయితి రాజ్ శాఖ మంత్రి చౌదరి భూపేంద్ర సింగ్‌ను టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో సన్మానించారు. తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను జాతీయ వేదికపై ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు రజిత శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్ పటేల్, వెంకట రమణ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని లైఫ్ కేర్ జెనరిక్ ఫార్మసి సమీపంలో శరత్ మ్యాక్సిజెన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి 60 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. కల్పన, రేవతి, వెంకట్రావు, రఘువరణ్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

**ప్రజాపక్షం /జనగామ:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇటీవల చేర్యాల మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా నియమించబడిన కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం 10 గంటలకు చేర్యాల మార్కెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, ఎంపిపిలు పార్టీల శ్రేణులు హాజరుకానున్నారు. కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి సోమవారం సాదాసీదాగా ప్రమాణ స్వీకారం చేసి కొద్ది రోజుల తరువాత భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. ప్రశాంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా మార్కెట్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# వరంగల్–ఖమ్మం–నల్గొండ ఎమ్మెల్సీ బరిలో గోపీక్రిష్ణ



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ రాజకీయాల్లో వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న తరుణంలో, ఈసారి ఎన్నికల బరిలో సరికొత్త సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. చదువుకున్న విద్యావంతులు, యువత ప్రాతినిధ్యం వహించే ఈ స్థానంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడగల సమర్థుడైన నాయకుడు చట్టసభకు వెళ్లాలనే ఆకాంక్ష పట్టభద్రుల్లో బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పేరం గోపిక్రిష్ణ అభ్యర్థిత్వంపై రాజకీయ వర్గాల్లో, మేధావుల్లో ఆసక్తికరమైన పరిశీలన సాగుతోంది.ఈ క్రమంలో ప్రత్యేక అభ్యర్థిత్వంగా హనుమకొండకు చెందిన 'పేరం గోపిక్రిష్ణ'.. పేరు వినిపిస్తున్నది.సాధారణంగా ఎమ్మెల్సీ స్థానాలకు రాజకీయ నేపథ్యం, పార్టీల అండదండలు ఉన్నవారే ఎక్కువగా పోటీ పడుతుంటారు. ఆయనకున్న సేవా దృక్పథం, ప్రజా సమస్యలపై ఉన్న అవగాహన, యువతతో ఉన్న సత్సంబంధాలు ఆయన్ను ఒక స్పెషల్ అభ్యర్థిగా నిలబెడుతున్నాయి. ఈక్రమంలో విద్యావంతుల ప్రతినిధిగా: పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగం, విద్యా రంగంలో మార్పులపై స్పష్టమైన విజన్ ఉన్న వ్యక్తిగా ఆయన సభలో బలమైన గళం కాగలరని భావిస్తున్నారు. అలాగే నేటి రాజకీయాల్లో నైతికత తగ్గుతున్న వేళ, రాజ్యాంగ స్ఫూర్తిని నమ్ముకుని ప్రజా సేవ చేయాలనే ఆయన సంకల్పం మేధావులను ఆకట్టుకుంటోంది.ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని పట్టభద్రులు, యువత మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పేరం గోపిక్రిష్ణ పోటీ చేస్తే బాగుంటుందనే అంచనాకు వస్తున్నారు. ఆయన వంటి విద్యావంతుడు, నిబద్ధత గల నాయకుడు శాసనమండలిలో అడుగుపెడితే, ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రుల గొంతుకకు సరైన న్యాయం జరుగుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరం గోపిక్రిష్ణ అభ్యర్థిత్వ పరిశీలన, రాబోయే రోజుల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోరును మరింత ఆసక్తికరంగా మార్చబోతున్నట్లు చెబుతున్నారు.

## రోడ్డు మరమ్మతులు ప్రారంభం



**ప్రజాపక్షం/వేలేరు:** ఇటీవల కురిషిన వర్షాలతో వేలేరు మండలంలోని చింతలతండా ఎర్రబెల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు మరమ్మతు పనులను ఆదివారం ఎర్రబెల్లి గ్రామసర్పంచ్ కాలేరు శ్రావణ్ ఆద్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి ఈసంధర్భంగా సర్పంచ్ శ్రావణ్ మాట్లాడుతూ చింతలతండా, ఎర్రబెల్లిగ్రామాల మధ్య దీర్ఘ కాలంగా రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులుఇరుగ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంధర్భంగా ఈరోడ్డు అభివృద్ది పనులు ఆదివారం ప్రారంభించడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో ఎర్రబెల్లి సర్పంచ్ గ్రామ సర్పంచ్ కాలేరు శ్రావణ్‌కుమార్,దస్తరి శ్రావన్,మాజీఎపిటిసి సాంబరాజు ,మాజీ సర్పంచ్ రామ్‌చందర్,లీగల్ అడ్వైజర్ సాంబయ్య, ఉపసర్పంచ్ భాస్కర్,పూజారి,పాల్గొన్నారు.

## బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పుల్లూరి




**ప్రజాపక్షం/ వరంగల్ :** నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి కుమారస్వామిని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు నియామక పత్రం అందచేశారు. హైద్రాబాద్ హిమాయత్ నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి, వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ బొట్ల శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు ఓదెల భద్రయ్యల సమక్షంలో ఈ నియామక పత్రం పుల్లూరి కుమారస్వామి అందించారు. అక్టోబర్ 16న వరంగల్ జిల్లా 2 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి, నర్సంపేట నియోజకవర్గంలో బిసి హక్కుల సాధన సమితిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పుల్లూరి కుమారస్వామి తెలిపారు

## ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని,కుడా చైర్మన్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్‌లో దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని హంటర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వాహకులు ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ప్రజలను ఆకర్షించేలా, వారికి ఉపయోగపడేలా ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడలేని ప్రముఖ దేవాలయాలు, ప్రత్యేక నిర్మాణాలు, వివిధ ప్రదర్శనలు, వినూత్న కార్యక్రమాలను వరంగల్‌లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.ఈసారి కూడా ఎగ్జిబిషన్‌ను ఎంతో చక్కగా, ఆకర్షణీయంగా మిరియాల వేణు, శ్రీకాంత్, వరుణ్, గోపి, ఫిరోజ్ రూపొందించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ప్రజలకు ఆహ్లాదంతో పాటు ప్రత్యేక అనుభూతిని అందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, ఎగ్జిబిషన్ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేదుకలో మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు,వేల్పుల మోహన్ రావు,డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్,నాయకులు సురేష్,వరుణ్, వేణు, నిర్వాహకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## హక్కుల కోసం గట్టిగా పోరాడుదాం

### ఉద్యమకారుల ఐక్యవేదిక కన్వీనర్ గుడిమల్ల రవికుమార్



**ప్రజాపక్షం/పరకాల :** తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం గట్టిగా పోరాడుదమని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక చైర్మన్ గుడిమల్ల రవికుమార్ ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఓదార్పు యాత్రలో భాగంగా పరకాల మండలంలోని వివిధ గ్రామాలలో గల ఉద్యమకారుల కుటుంబాలను సందర్శించారు. అనంతరం పరకాల పట్టణంలోని అమరల వీరుల మైదానంలోని అమరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించినప్పటికీ అవి ఎక్కడికక్కడే మిగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2001 పూర్వం మనం ఎక్కడ ఉన్నావో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని ఇప్పుడు ఎక్కడ ఉన్నాము ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్యమకారులను కోరారు. ఉద్యమకారులకు సంబంధించిన హక్కులకు పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా పాల్గొన్న ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు. ఆ సమస్యలు పరిష్కారం కాకపోతే గత పాలకులు పట్టిన గతే నేటి పాలకులకు పడుతుందని ఆయన హెచ్చరించారు. రానున్న కొద్ది నెలల్లో ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలంలోని ఉద్యమకారులు, మాజీ కౌన్సిలర్ దామెర మొగిలి, ఉద్యమకారులు బొచ్చు కుమారస్వామి, అంకేశ్వర రమేష్, బిక్షపతి, శ్రీరాముల పైడి, అలియాబాద్ సర్పంచ్ సనత్ కుమార్ తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

### కమలాపూర్ సిఐ నవీన్



**ప్రజాపక్షం/కమలాపూర్:** వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశాల మేరకు కమలాపూర్ సిఐ నవీన్ ఆధ్వర్యంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల గ్రామంలో జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమలాపూర్ సిఐ నవీన్ మాట్లాడుతూ... యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం గురించి సమాచారం ఉంటే 1908 టోల్‌ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. అలాగే సైబర్ నేరాలపై నాటికను ప్రదర్శించి సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎస్ఐ మధు, జాగృతి కళాబృందం ఇంచార్జ్ మహిళా ఏఎస్ఐ నాగమణి, హెడ్ కానిస్టేబుల్స్ విలియం, వెంకటేశ్వర్లు, పోలీసులు పూల్‌సింగ్, హోంగార్డ్స్ శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నమ్మించారు.. నన్ను నట్టేట ముంచారు..



**ప్రజాపక్షం/నడికూడ :** ఎన్నికల్లో పోటీ చేయమని ప్రోత్సహించి,ఇప్పుడు పట్టించుకోవడం లేదు అని నడికూడ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌకొండ గ్రామానికి చెందిన చుక్క నవీన్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం మొ దటి విడతలో తనకు ఇల్లు మంజూరైందని,అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి విడతలో తన అన్నకు ఇల్లు ఇస్తామని,రెండో విడతలో తనకు ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పారని తెలిపా రు.డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మే కల రఘుపతి, మోర్తాల రాజు,చుక్క కుమార్ తదితరులు తనను స ర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని ప్రోత్సహించారని నవీన్ తెలిపా రు.నామినేషన్ ఖర్చుతోపాటు ఎన్నికల ప్రచారానికి అయిన ఖ ర్చును భరిస్తామని,ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో ప్రా ధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.వారి మాటలు నమ్మి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేశానన్నారు.ప్రస్తుతం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకుండా,ఎన్నికల సమయంలో అయిన ఖర్చులను కూడా తనపైనే భారం మోపడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే స్పందించి తనకు న్యాయం చేయాలని నవీన్ కోరారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన




**ప్రజాపక్షం/ఖానాపురం:** వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఖానాపురం మండలంలో అటవీశాఖ అధికారుల స్థానికులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. డిఆర్‌ఓ సుధాకర్, ఎఫ్‌బిఓ వెంకన్న ఆధ్వర్యంలో బుధరావుపేట బీట్‌తో పాటు చిలుకమ్మనగర్, పాఖాల బీట్ 1, అశోకనగర్ సెక్షన్లలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనిషి వన్యప్రాణుల ఘర్షణ నివారణ, పశువుల నష్టపరిహారం నిబంధనలు, వేట ఉచ్చుల నివారణ చర్యలు, వన్యప్రాణుల సంరక్షణ, పరిరక్షణపై గ్రామస్థులకు వివరించారు. వన్యప్రాణుల రక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకమ్మనగర్ సర్పంచ్ బాధరబోయిన నరేష్, సింగ్ సుధాకర్, యోగి రమేష్, బేస్ క్యాంప్ వాచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో రావణవధకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** విజయదశమి సందర్భంగా ఈ నెల 20న రంగసాయిపేటలోని మహంకాళి ఆలయ ప్రాంగణంలో రావణవధ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించినట్లు దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. ఆదివారం కాంక్ష కన్వెన్షన్‌లో ఆయన అధ్యక్షతన ఉత్సవ సమితి సమావేశం జరిగింది. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించి, ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పుర ప్రముఖులు తమ సలహాలు, సూచనలు అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారులు ముత్తినేనిన రామమూర్తి, మండల లక్ష్మ య్య, ఉపాధ్యక్షుడు పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, డాక్టర్ కోట శ్రీధర్‌కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యనిర్వహక కార్యదర్శులు పాకాల మనోహర్, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, కార్యదర్శులు కేంచ రమేష్, బజ్జూరి వీరేశం, కన్నెబోయిన కుమార్, కార్యవర్గ సభ్యులు పాకాల రాజేందర్, గుండు నవీన్‌కుమార్, కత్తెరపల్లి వేణు, దేవునూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని తిప్పలు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని చింతలతండ గ్రామరైతులు ఓవర్‌లోడ్ విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం వేలేరు మండలంలోని చింతలతండ గ్రామ రైతులు విద్యుత్ సరఫరా సమయానుకూలంగా లేకపోవడంతో రాత్రింబవళ్లు నాణ్యమైన విద్యుత్ కోసం నిరంతరం ఎదురు చూడడం జరుగుతోందని గ్రామశివారులోని ట్రాన్స్ ఫారమ్‌లపై అధిక లోడు పడడంతో విద్యుత్ మోటర్లు కాలిపోవడంతో ఆర్థికంగా, మానసికంగా నష్టపోవడం జరుగుతోందని ఇట్టి విషయాన్ని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి నాణ్యమైన విద్యుత్‌ను అందించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.కార్యక్రమంలో లీగల్ అడ్వైర్ ఆంగోతు సాంబయ్య,మాజీ ఎంపిటీసి సాంబరాజు,మాలోతు పూజారి, మాలోతు సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఆర్ అసోషియేసన్ అధ్యక్షుడి ఎంపిక



**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేలేరు మండలంలోని సోడషపల్లి గ్రామానికి చెందిన కీర్తి సురేష్,ఉపఅధ్యక్షుడిగా దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా శైలం బాలరాజు, కార్యదర్శులుగా రేసు మధు, శంకర్, ఠాగూర్,కాలేరు వికాస్, బొజ్జ శ్రీకాంత్ తదితరులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు కోమాండ్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవిందర్, ఉపాధ్యక్షులు కొమ్ముల దిలీప్, ప్రధాన కార్యదర్శి వేములపల్లి సునీత, కార్యదర్శిగా మూర్తి, డాక్టర్ బండి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని ఈఓ కార్యాలయం వద్ద ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కూలీగా పని చేస్తున్న సుందర్ తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు.ఆలయంలో విధులు నిర్వహిస్తున్న తూనూరి సంతోష్‌కు ఆ సెల్‌ఫోన్ లభించడంతో దానిని భద్రంగా కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు.పోలీసుల ఆధ్వర్యంలో పోగొట్టుకున్న బాధితుడిని గుర్తించి ఆదివారం కాళేశ్వరం ఎస్ఐ సురేశ్ చేతుల మీదుగా అందజేసారు.దొరికిన ఫోన్‌ను నిజాయితిగా సొంతదారునికి చేర్చేలా మానవత్వం చాటిన తూనూరి సంతోష్,కనుకుల పవన్‌ను ఎస్ఐ సురేశ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి
### గూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలాజీ నాయక్





**ప్రజాపక్షం/గూడూరు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, గూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దారావత్ బాలాజీ నాయక్ కోరారు. ఆదివారం ఆయన ప్రజాపక్షంతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు అవసరమని పేర్కొన్నా రు. ముఖ్యంగా విద్యారంగ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థంగా వినిపించే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన నరోత్తం రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి గెలిపించాలని నరేష్ రెడ్డి, బాలాజీ నాయక్ విజ్ఞప్తి చేశా రు.

# ఉద్దేశపూర్వకంగా రోడ్డు పనులు నిలిపివేత



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కోర్టు తీర్పును వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా కక్ష పూరితంగా రోడ్డు పనులను నిలిపివేస్తున్నారని, రోడ్డు వెడల్పుల్లో భాగంగా షాపు యజమానులకు ఉన్న హక్కులను కోర్టు తీర్పు స్పష్టంగా నష్టపరిహారం చెల్లించాలి అని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు పాలకులు, కోర్టు తీర్పు ప్రకారం షాపు యజమానులకు నష్టపరిహారం చెల్లించి తక్షణమే రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని బిఆర్ఎస్ రైతు మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టనంలోని మాధన్నపేట రోడ్డు పనుల బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించి, వ్యాపారుల, ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్‌గా మాదన్నపేట రోడ్డు విస్తరణ పనులను తన ఏజెన్సీకి దక్కించుకొని 9 నెలలుగా పనులను సాగదీస్తూ నత్తనడకన పనులు చేస్తున్నారన్నారు. దీంతో ప్రయాణికులు, వ్యాపారస్తులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.తక్షణమే రోడ్డు పనులను పూర్తి చేసి దసరా పండుగకు ఆడపడుచులకు, వ్యాపారస్తులకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, డివిజన్ కో ఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, డివిజన్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డి, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు బానోతు నవీన్ నాయక్, భూస శిరీష రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కుపై దాడి సరికాదు

### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




**ప్రజాపక్షం/హనుమకొండ :** భారత ఎన్నికల ప్రక్రియలో మైనారిటీల స్థితిగతులు, ఓటు హక్కు, రాజకీయ ప్రాతినిధ్యం, ఎన్నికల జాబితాల సవరణ తదితర అంశాలపై హనుమకొండలోని జకారియా ఫంక్షన్ హాల్లో ఇండియన్ నేషనలిస్ట్ మూమ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధంగా ఉండాలే తప్ప, అర్హులైన పౌరుల్లో అనుమానాలు, భయాందోళనలు కలిగించే విధంగా ఉండకూడదని అన్నారు.దేశంలో కొత్త తరం జెన్ జీ యువత పెద్ద సంఖ్యలో ఓటర్లుగా మారుతున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియపై వారికి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు.“జెన్ జీ యువత చేతిలో మొబైల్ మాత్రమే కాదు.. ప్రజాస్వామ్య భవిష్యత్తు కూడా ఉంది. వారి ఓటు వారి భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది” అని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, మైనారిటీ సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాలని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసి, ప్రతి అర్హుడైన పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి,ఇండియన్ నేషనలిస్ట్ మూమ్మెంట్ నాయకులు, మైనారిటీ ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, యువత, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌వుడ్ విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థిని జిడి జాగృతి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది.ఇటీవల జయశంకర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన సభలో కరస్పాండెట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ విద్యార్థిని జిడి జాగృతికి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాగృతి క్రమ శిక్షణ,నిరంతర శ్రమ,క్రీడలపై ఉన్న ఆసక్తి అంకిత భావం రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా చేసిందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉన్నతంగా రాణించి పాఠశాల, జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి విద్యతో పాటు అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతూ ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం..

### మరిపెడ యువతి దారం సుప్రజ మృతి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన యువతి దారం సుప్రజ (30) దుర్మరణం చెందారు.సుప్రజ ప్రస్తుతం అమెరికాలోని మిస్సోరి రాష్ట్రం సెయింట్ లూయిస్ నగరంలో కుటుంబంతో కలిసి నివసిస్తూ అక్కడ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. ప్రతిరోజులాగే రాత్రి రెస్టారెంట్ మూసివేసి స్నేహితురాలితో కలిసి కారులో ఇంటికి బయలుదేరారు.మార్గమధ్యలో వేగంగా వచ్చిన ట్రక్కు వారి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుప్రజ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితురాలికి తీవ్ర గాయాలయ్యాయి .సుప్రజకు భర్త, చిన్న కుమారుడు ఉన్నారు. తమ కుమార్తె మృతి వార్త విని మరిపెడలోని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అమెరికాలో ఉన్న భారత రాయబార కార్యాలయ అధికారులు మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం

# నాలుగో తరం మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలం నర్సాపూర్ గ్రామం నాలుగో తరం మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుకలను మునిగడుపుల ప్రసన్నలసందీప్ కూతురు హియాన్ని పటేల్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన పెంచాల మల్లికాంబ–రాజయ్యల కుమార్తె రజిత, కుమార్తె ప్రసన్న భర్త సందీప్,ప్రసన్న కుమార్తె హియాన్ని పటేల్ మొదటి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.నాలుగు తరాల కుటుంబ అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు,బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారి హియాన్ని పటేల్‌తో కేక్ కట్ చేయించి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.నాలుగో తరం మనవరాలి మొదటి పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ వేడుక కుటుంబ సభ్యుల్లో సంతోషాన్ని నింపడంతో పాటు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బిఆర్ఎస్ గ్రామ, యూత్ కమిటీల ఎన్నిక



**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ, యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పేర్కారి నర్సింహారావు, ఉపాధ్యక్షులుగా నల్లబెల్లి అన్నయ్య, సోరుపాక సదానందం, ప్రధాన కార్యదర్శులుగా లైశెట్టి కుమార్, దాసారపు రాజేందర్, కోశాధికారిగా నల్లబెల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా యాల్ల కార్తీక్, ఉపాధ్యక్షుడిగా సందీప్, సాయి, ప్రధాన కార్యదర్శిగా మద్దెల సిద్దు, కోశాధికారిగా ఈర్ల విష్ణు, ప్రచార కార్యదర్శిగా బుర్ర రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా కందుల నవీన్, యాల్ల కోటి, తాడవేణి సన్నీ, తాడవేణి విజయ్, యాళ్ల శివ, తెలుకుంట్ల రంజిత్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, మాజీ సర్పంచ్‌లు, పిఎసిఎస్ డైరెక్టర్, యూత్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

తెలంగాణ సాయుధ పోరాట యోధుడికి
సముచిత గౌరవం కల్పించాలి

సిఎం రేవంత్‌రెడ్డికి కురుమ సంఘం విజ్ఞప్తి



**ప్రజాపక్షం/గూడూరు:** వరంగల్ జిల్లా మామూనూరులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు గొల్ల కురుమల ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని తెలంగాణ కురుమ సం ఘం డిమాండ్ చేసింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొయురయ్య చేసిన పోరాటాన్ని గుర్తించి ఆయనకు ప్రభుత్వపరంగా సముచిత గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని సంఘం నాయకులు పేర్కొన్నారు. గూడూరు మండల కేంద్రంలోని అంగడి మైదానంలో తెలంగాణ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మ హబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ మా ట్లాడారు. మండల అధ్యక్షుడు మండల ఉపేందర్ అ ధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సంఘం నాయకులు పాల్గొని మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలనే డిమాండ్‌ను ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ చరిత్రలో దొడ్డి కొమురయ్యకు ప్రత్యేక స్థానం ఉందని నాయకులు అన్నారు. భూస్వామ్య నిరంకుశ పాలనకు వ్య తిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన ధైర్యంగా పోరాడి అమరడయ్యారని గుర్తు చేశారు. ఆయన త్యాగం తెలంగాణ ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అలాంటి మహోనీయుడి పేరును వరంగల్ ప్రాంతానికి కీలకమైన మామూనూరు విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలను నిజమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.కొండకల్‌లో ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి అని నాయకులు స్పష్టం చేశారు. ప్ర భుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖుల సేవలను గుర్తిస్తూ వారి స్మారక చిహ్నాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు. మామూనూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టడం ద్వారా తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసే అవకాశం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి మామూనూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ కురుమ సంఘం తరపున విజ్ఞప్తి చేవారు. ప్ర భుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకునే వరకు ఈ డిమాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నాయకులు తెలిపారు. దొడ్డి కొమురయ్య పేరు మామూనూరు విమానాశ్రయానికి పెట్టె వరకు గొల్ల కురుమ సమాజం తరపున మా డిమాండ్ బ లం గా వినిపిస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించి చారిత్రక నిర్ణయం తీసుకోవాలి అని నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కు రుమ గౌరవ అ ధ్యక్షులు సాంబయ్య, ఉపాధ్యక్షుడు చిట్టె వెంకన్న జూకంటి కుమార్ కంచ మొగిలి బండి వెంకన్న కుండే కిషన్ కోరే కుమారస్వామి కోరే దేవేందర్ మండల మల్లేష్ విగ్రహా కమిటి సభ్యులు పోతరాజు రవి కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను రోడ్డున పడేయడం సరికాదు

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీజంగేడు రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారాలకు తక్షణ సహాయం కింద 50 వేల రూపాయలు అందజేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు.తమ జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ చిరు వ్యాపారులు చేపట్టిన నిరవధిక సమ్మెకు రవి పటేల్ సంఘీభావం తెలిపారు. చిరు వ్యాపారులు నిర్వహించుకుంటున్న పూల బండ్లు, పండ్ల బండ్లు, మంగలి షాపులు, టీ దుకాణాలు, కిళ్లీ కోట్లు, ఇతర చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు. దసరా పండుగకు ముందు చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించి, వారి జీవనోపాధిని దెబ్బతీసి కుటుంబాలను రోడ్డున పడేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని రవి పటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ అవసరమే అయినప్పటికీ, ఎన్నో సంవత్సరాలుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చిన్న వ్యాపారాలే జీవనాధారంగా ఉన్నాయని, అలాంటి వారిని ఒక్కసారిగా రోడ్డున పడేయడం మానవత్వం కాదని అన్నారు.కూల్చివేతల వల్ల నష్టపోయిన ప్రతి చిరు వ్యాపారికి రూ.50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. అలాగే రోడ్డు విస్తరణకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను రూపొందించి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించి, తిరిగి అదే ప్రాంతంలో పక్కా షాపులు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని అన్నారు.ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు భవిష్యత్తులో చేపట్టే ప్రతి న్యాయబద్ధమైన కార్యాచరణకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని రవి పటేల్ హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే చిరు వ్యాపారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయికృష్ణ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ జన్మదిన వేడకలు ఆదివారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు వేడుకలకు హాజరై సాయికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సాయికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట న్యాయస్థానం ఎజిపి బండి శివకుమార్, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రావుల భాస్కర్‌రెడ్డి, నెక్కొండ సహకార సంఘం డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోణిజేతి బిక్షపతి, జిల్లా ఓబిసి నాయకులు రాచకొండ రఘు పాల్గొన్నారు.

# ఒబిసి సెల్ జిల్లా చైర్మన్ పదవికి దరఖాస్తులు

12 వరకు దరఖాస్తు చేసుకోవాలి

డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ జిల్లా చైర్మన్ పదవికి అర్హత కలిగిన ఒబిసి నాయకుల నుంచి దరఖాస్తులను ఈ నెల 12 న స్వీకరించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి పనిచేస్తూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయగల సామర్థం ఉన్న ఒబిసి నాయకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నిరంతరం పనిచేసే నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఒబిసి సెల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి పరిశీలకులు కుమారస్వామి బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు సంస్థాగత నిర్మాణంలో చురుకుగా పనిచేసే నాయకులు తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ, ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసే విధంగా పనిచేసే నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ నెల 12 న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఐఎన్‌టియుసి ఆఫీస్)లో తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శీను, మండల పార్టీ అధ్యక్షులు రామినేని రవీందర్, శీను, విజయ్, పృథ్వి, చల్ల రేణుక, సురేష్, అఖిల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఓటు నమోదు సన్నాహక సదస్సు నిర్వహించారు. ఆదివారం వరంగల్‌లోని రాజశ్రీ గార్డెన్స్‌లో జరిగిన సమావేశానికి గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, మాజీ ఎంఎల్‌ఏ నన్నపునేని నరేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ 2024లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో ఎన్‌రోల్‌మెంట్, పోలింగ్ ప్రక్రియలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ, ఇంజనీరింగ్ లేదా ఇతర అర్హత కలిగిన కోర్సులు పూర్తి చేసిన పట్టభద్రులను గుర్తించి, అధికారిక ఎన్నోల్మెంట్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అర్హులైన రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కూడా సమాచారం అందించాలని కోరారు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులందరి ఎన్‌రోల్‌మెంట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి డివిజన్‌కు ఒక ఇన్‌చార్జి ప్రతి 100 మంది పట్టభద్రులకు ఒక ఇన్‌చార్జిని నియమించినట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, ఎన్నోల్మెంట్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే నియోజకవర్గ స్థాయి సమన్వయ బృందం దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎన్రోల్మెంట్‌కు తుది గడువు నవంబర్ 6 అయినప్పటికీ, అక్టోబర్ 25లోగా అర్హులైన పట్టభద్రుల నమోదు పూర్తి చేసి, డివిజన్ వారీ వివరాలను పార్టీ కార్యాలయానికి అందజేయాలని కార్యకర్తలకు సూచించారు. సోషల్ మీడియా వచ్చే సమాచారాన్ని ధృవీకరించుకున్న తర్వాతే ప్రచారం చేయాలని, అవసరమైన చోట అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, మహిళా యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐకి ఘన సన్మానం




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సురేశ్‌ను ఆదివారం కాళేశ్వరం వ్యాపార, వర్తక సంఘం ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గందెసిరి సత్యనారాయణ,వర్తక సంఘం అధ్యక్షులు గందెసిరి మధుసూదన్, కార్యదర్శి రేణుకుంట్ల శ్రీనివాస్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సేవలు అనిర్వచనీయం



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వేడుకల పక్షోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులను బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కేవలం భారతదేశానికే కాకుండా, ప్రపంచానికే దిశా నిర్దేశం చేసే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో 140 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తూ, దేశాన్ని అగ్రపథాన నిలుపుతున్న మహోన్నత నాయకుడు మోదీ అని ప్రశంసించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కుమ్మరి శంకర్, సంటి అంజిబాబు, చిక్కుడు మల్లేశం, సగ్గు రాహుల్, కట్కం శ్రీనివాస్, మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో అంజలి కిడ్నీ కేర్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధులకు ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఉత్తర తెలంగాణలోనే తొలిసారిగా ఈ తరహా మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, గుండేటి నరేందర్, బస్వరాజు శ్రీమాన్, తత్తారీ లక్ష్మణ్, గోరంట్ల రాజులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొరివి పరమేష్ మాట్లాడుతూ శిభిరానికి వచ్చిన సుమారు 500 మందికి కిడ్నీలో రాళ్లు, మూత్ర విసర్జనలో ఇబ్బందులు, పొత్తి కడుపులో నొప్పి, మూత్రంలో చీము తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకుల, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రస్మా మండల అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం/రాయికల్:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాయికల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డిని రాయికల్ ప్రెస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు చింతకుంట సాయి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యాభివృద్ధికి ట్రస్మా ప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు.జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా చూడాలని,నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు సింగని శ్యాంసుందర్,సహ కార్యదర్శి తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులు తీగుళ్ల గోపి, ఓరుగంటి భీమరాజు,కళ్లెం శ్రీనివాస్,ప్రెస్ జేఏసీ సభ్యులు అనుపురం లింబాద్రి,వాసం లింబాద్రి, ఎనుగంటి రాజు, వట్టిమల్ల గంగాధర్, మహమ్మద్ షాకీర్, గట్టుపెల్లి నరేష్,మొగిలిపాక మహేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న శఠకోప రామానుజ జియర్ స్వామి

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న తమిళనాడు శ్రీవిల్లిపుత్తూర్ స్వామి మానవాళ మాముని సన్నిధి 23వ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శఠకోప రామానుజ జియర్ స్వామి వారు ఆదివారం బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన జియర్ స్వామి వారికి దేవాలయ అర్చకులు, అధికారులు సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారు ఆలయంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జియర్ స్వామి వారు భక్తులకు, ఆలయ సిబ్బందికి తన మంగళాశాసనాలు (ఆశీస్సులు) అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారిడి.కిరణ్,దేవాలయ పునరుద్ధరణ కమిటీ (రెనోవేషన్ కమిటీ) చైర్మన్ చీర్నెని శ్రీనివాస్, కమిటీ సభ్యులు మల్లేశం, సురేందర్,సుభాష్ ఉపసర్పంచ్ ఎనగంటి జితేందర్,దేవస్థాన అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ చార్యులు, చిన్న సంతోష్ చార్యులు, మధుకుమార్ చార్యులు మరియు ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మార్కెట్ కమిటీకి ముక్కోణ పోటీ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటిటి నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అశావహులు చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి మూడేండ్లు కావస్తున్నప్పటికి ఇప్పటివరకు నియోజకవర్గం పరిధిలోని నామినేటేడ్ పోస్టులను సైతం భర్తీ చేయకపోవటంతో కార్యకర్తలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. నియోజకవర్గం కేంద్రంలోని మార్కెట్ కమిటి, సుడా చైర్మన్, ఆలయ కమిటీలు, పిఎసిఎస్ చైర్మన్‌లు భర్తీకి నోచుకోలేదు. నియోజకవర్గంలోని మూడు మార్కెట్ కమిటీల్లో నియోజకవర్గం కేంద్రంలోని గ్రేడ్ వన్ మార్కెట్ కమిటిని ఖాళీగా ఉంది. చిన్నకోడూరు, నంగునూర్ మండలం సిద్దన్నపేట మార్కెట్ కమిటీలను కొద్ది నెలల క్రితం భర్తీ చేశారు. సిద్దిపేట మార్కెట్ కమిటి జనరల్ మహిళ, నంగునూర్ జనరల్, చిన్నకోడూరు సైతం జనరల్ కేటాయించారు. నంగునూరులో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరులో బిసి సామాజిక వర్గానికి చెందిన మీసం మహేందర్‌కు కేటాయించారు. సిద్దిపేట మార్కెట్ కమిటీకి త్రీముక పోటీ నెలకొంది. సిద్దిపేట జనరల్ మహిళ కావటంతో చైర్మన్ పదవిని నియోజకవర్గంలోని ముఖ్య నేతలు తమ సతీమణుల కోసం ఆశీస్తున్నారు. ప్రధానంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ సతీమణి షభాన అత్తు, ఎస్సీసెల్ జిల్లా మాజీ చైర్మన్ బొమ్మల యాదగిరి సతీమణి అన్నపూర్ణ, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మిల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి





గత మూడు యేండ్ల నుంచి ముగ్గురు ఆశవాహుల తాము నమ్ముకున్న నేతల చుట్టూ చక్కర్లు కొడుతూవస్తున్నారు. మూడు ముక్కల ఆటలో జాక్‌పాట్ ఎవరు కొడుతారోనని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. విజయదశమి పర్వదినం లోపు నామినేటేడ్ పోస్టులను భర్తీ చేస్తామని అధిష్టానం చెప్పటంతో ఆశావహులు తన అదృష్టాన్ని పరీక్షించేందుకు సమయత్తామవుతున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు పాలకవర్గానికి రెండు,మూడు రోజుల్లో తెరదించడానికి పార్టీ అధిష్టానం సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది . వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎలాగైనా తన సతీమణి షబానాకు కట్టబెట్టడానికి గత మూడు యేండ్ల నుంచి సిద్దిపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తువస్తున్నారు. పార్టీ అధికారంలో లేని సమయం నుంచి అష్టకష్టాలు పడుతూ పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తువస్తున్నానని... అధికారంలోకి వచ్చిన తర్వాత సైతం పార్టీ పటిష్టతే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తన సతీమణికి చైర్మన్ పదవి ఇవ్వాలని తాను నమ్ముకున్న నాయకుల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేయటంలో ముఖ్య పాత్ర నిర్వహించారు. అత్తుఇమామ్ తన గురువు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ద్వారా తీవ్ర స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. ఎస్సీ సెల్ నేత బొమ్మల యాదగిరి సైతం తన సతీమణికి ఇప్పించేందుకు జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామితో ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న ముద్దం లక్ష్మి సైతం గత దశాబ్ధాకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. చైర్మన్ పదవి జనరల్ మహిళ కావటంతో ముందు తనకే అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానంపై వత్తిడి తెస్తున్నారు. గత కొన్ని రోజులుగా నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ముగ్గురి మధ్య సయోధ్య కుదిర్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాని ముగ్గురు నేతలు సైతం తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కావాలని పట్టుబడుతున్నారు. ముగ్గురు నేతల్లో మార్కెట్ కమిటి చైర్మన్ ఏవరిని వరిస్తుందో,. పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఏవరికి అందుతాయో అని తెలుసుకోవాలంటే కొన్ని రోజుల్లో తేలనుంది. ముగ్గురు ఆశావహులు సైతం తమకే మార్కెట్ పదవి దక్కుతుందని పూర్తి దీమాతో ఉన్నారు. ఏవరి ఆశలు ఫలిస్తాయో.. ఎవరి ఆశలు అడియాశాలైతాయో తేలాలంటే కొన్ని రోజులు వేచిచూడక తప్పదు.

## ఆకునూర్‌పంచాయితీ నిధులపై విచారణకు డిమాండ్

**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల మండలం ఆకునూర్ గ్రామపంచాయితీకి నవంబర్ 2025 నుంచి 2026 జులై 2 వరకు వచ్చిన 78.95 లక్షల నిధులు వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను కోరారు. పంచాయితీకి సాధారణ, రాష్ట్ర కేంద్రార్థిక సంఘం ఎంజిఎన్ఆర్ఇజీఎస్ నిధుల రూపంలో మొత్తం 78,95,035 వచ్చినట్లు అధికారిక రెవెన్యూ రిపోర్టు ఆధారంగా పేర్కొన్నారు. అయితే గ్రామంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, నిధులు ఖర్చుపై ప్రజలకు పూర్తి వివరాలు తెలియడంలేదని తెలిపారు. నిధులకు సంబందించిన బ్యాంక్ స్టేట్‌మెంట్లు, బిల్లులు, వౌచర్లు ఎంజిఎన్ఆర్ఇజీఎస్ మస్టర్ రోల్స్‌ను పరిశీలించి, పనులపై స్థలపరిశీలనతో పాటుగా పూర్తి ఆడిట్ నిర్వహించాలని బిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, ప్రచార కార్యదర్శి శనిగరం లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.అవకతవకలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోని, విచారణ ఫలితాలను గ్రామ ప్రజలకు వెల్లడించాలని కోరారు. కోరిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, వీరయ్య,రమేష్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## రూ.10 లక్షలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలు ఓట్లువేసి హరీష్‌రావును గెలిపిస్తే,ప్రజా సమస్యలను గాలికొదిలి ఏం చేస్తున్నావ్ అని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ప్రశ్నించారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏళ్ల తరబడి సిద్దిపేటను తన రాజకీయ అడ్డాగా చెప్పుకున్న హరీష్ రావు.. ఇప్పుడు నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడిగా నియోజకవర్గంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత హరీష్ రావుపై ఉందన్నారు. నియోజకవర్గాన్ని విడిచిపెట్టి ఏం చేస్తున్నారు అని, ప్రజల సమస్యలు మీకు కనిపించడం లేదా హరీశ్‌రావు అని ప్రశ్నించారు.



క్రాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వమే నిజమైన నాయకత్వమని, ప్రజల కష్టాల్లో వారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం అంజిరెడ్డి, మైనారిటీ జిల్లా చైర్మన్ రషద్, వాహబ్, కొడారి మల్లారెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, టిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఎఎంసీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్,చోట అజ్మత్, అతిఫ్, రాఘవపూర్ సర్పంచ్ పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కంతుల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకటి,కాంగ్రెస్ నాకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక సర్పంచ్

**ప్రజాపక్షం/కాళేశ్వరం;** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేశ్‌ను ఆదివారం కాళేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఎస్ఐకి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సంధర్బంగా కాళేశ్వరం గ్రామ పంచాయతీలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై మర్యాదపూర్వకంగా చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాక్షించారు.

## ఎంఎస్‌ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/టేకుమట్లః** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో నిర్వహించే ఎంఎస్‌ఎఫ్ జాతీయ సభలను విజవయంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్‌పి మండలాధ్యక్షుడు మాడుగుల వీరయ్య మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్ల పోరాటం కొనసాగించామని అందువలన వర్గీకరణ ఫలాలు వృధాగా పోకుండా విద్య, ఉద్యోగ రంగాలలో ఎస్‌సి వర్గీకరణ 9 శాతం ఫలితాలను సంపూర్ణంగా అందుకునే విధంగా విద్యార్థులు నిరుద్యోగులు తమ నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంచుకోవాలని డ్రెస్‌కోడ్‌తో రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు రామ్ రాంచందర్ మాదిగ, మండల సీనియర్ నాయకులు రేణికుంట్ల శంకర్ మాదిగ, పాల్గొన్నారు.

## రత్నాకర్ రావుకు ఘన నివాళి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** మాజీ మంత్రి, దివంగత జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి సందర్భంగా మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌లో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోరుట్లలోని వెటర్నరీ కళాశాల వద్ద జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి జువ్వాడి నర్సింగ్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య, జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈనెల 11వ తేదీన ప్రారంభం కానుండగా, ఆదివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## గార్వి పండుగలో వంగ రాజేశ్వర్ రెడ్డి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణంలోని 6వ వార్డులో ఇస్లాంపుర ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గార్వి పండుగలో ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. సిద్దిపేటలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు గార్వి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లాంపుర ముస్లిం సోదరులు, స్థానికులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సడన్ బ్రేక్‌తో బైక్ రైడర్‌కు గాయాలు

**ప్రజాపక్షం/కొండపాక :** డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న అవెంజర్ బైక్ కారును ఢీకొన్న ఘటన ఆదివారం మధ్యాహ్నం కొడకండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో కార్ నంబర్ టీజీ 08 జెడ్/ఆర్ 4827 డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వెనకాలే వస్తున్న అవెంజర్ బైక్ టీఎస్ 02 ఎఫ్‌జి 7860 రైడర్ అదుపుతప్పి కారును వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ రైడర్ చేతికి ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజు, స్థానిక కౌన్సిలర్ హరిత నర్సింగరావు ఆదివారం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంగ శ్రీకాంత్ తో పాటు పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతులకు 6 గంటల కరెంటు కూడా రావడం లేదు



**ప్రజాపక్షం / మెదక్:** పంటలు పొట్ట దశలో ఉన్న సమయంలో రైతులకు కనీసం ఆరు గంటల త్రీఫేజ్ విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ విద్యుత్ శాఖ కార్యాలయాన్ని సందర్శించి ఏడీఈ మోహన్‌బాబును కలిసి రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వివరించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ అంతరాయాలతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్నాయని, పంటలకు కీలక సమయంలో నీరు అందక దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. రైతులు విద్యుత్ కోసం ధర్నాలు చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అవసరమైన మేరకు త్రీఫేజ్ విద్యుత్ కూడా అందించడం లేదని ఆరోపించారు. రేపటిలోగా విద్యుత్ సరఫరా మెరుగుపడకపోతే రైతులతో కలిసి అన్ని మండలాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం ఎండిపోయిన పంటలను, సబ్ స్టేషన్ లో కరెంటు సరఫరాపై ఆరా తీశారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ ఆంజనేయులు, సోహెల్, నాయకులు కృష్ణారెడ్డి, జీవన్ రావు ,మాయ మల్లేశం, సాదిక్ తో పాటు ఇతర నాయకులు ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ఆర్టీసీ కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ డిపో వద్ద తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ) ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అక్టోబర్ 9న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీడబ్ల్యూయూను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆవుల రాజిరెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో టీడబ్ల్యూయూ నాయకులు ఎం.ఆర్.కే. రావు, శాఖయ్య, సంగమేశ్వర్, సౌజన్య, డిపో నాయకులు వెంకట్ గౌడ్, నాగరాజు, శేఖర్, ప్రేమ్, ఇస్మాయిల్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు రవి శంకర్, రవి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నర్సాపూర్ డిపో వద్ద ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో మెరిసిన సహారా యూత్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** బంతి గాల్లోకి ఎగిరింది. బ్యాట్ బౌండరీ దాటింది. ప్రతి వికెట్‌తో ఉత్కంఠ పెరిగింది. గెలుపే లక్ష్యంగా ఆటగాళ్లు చివరి బంతి వరకు పోరాడటంతో క్రికెట్ టోర్నమెంట్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మొత్తం 8 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో సహారా యూత్ జట్టు తనదైన ఆటతీరుతో మెరిసింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో సమష్టిగా రాణిస్తూ క్రీడాభిమానులను ఆకట్టుకుంది. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తినిపెంపొందించడంతో పాటుప్రతిభనువెలికితీయాలనేఉద్దేశంతో యువసేన యూత్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ప్రతి మ్యాచ్‌లోనూ జట్లు హోరాహోరీగా తలపడగా, ఆటగాళ్ల ప్రతిభతో మైదానం ఉత్సాహభరితంగా మారింది. సహారా యూత్ ఆటగాళ్లు విజయం కోసం చివరి వరకు పోరాడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఫలితం కంటే క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, స్నేహభావంతో పోటీ పడటమే ముఖ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. యువత క్రీడల్లో మరింతగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలనిఆకాంక్షించారు. గెల పొందిన వారికి శ్రీ సాయి ట్రేడర్స్ యజమాన్యం బహుమతులు అందజేశారు.

## గత పాలకవర్గం కేటాయించిన స్థలంపై వివాదాలు తగవు

**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాకలోని సర్వే నంబర్లు 731, 733 లలో ఉన్న 2 ఎకరాల 18 గుంటల భూమిలో మా పూర్వీకుల నుంచి ఉపయోగించుకుంటున్న దొడ్ల అడుగు భూమితో పాటు దానికి ఆనుకొని ఉన్న మిగులు భూమిని రెడ్డి కుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అప్పటి సర్పంచ్ చిట్టి మాధూరి హయాంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి అధికారికంగా కేటాయించారని కొండపాక రెడ్డి సంఘం అధ్యక్షుడు దొమ్మాట మహిపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పేర్కొన్నారు . ఈ విషయాన్ని తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్టు వారు తెలిపారు. అనవసరమైన తగువులాట పెట్టించే విధానం సరైంది కాదన్నారు. అప్పటి ప్రభుత్వంలో కొండపాకకు మంజూరైన 10 కోట్ల నిధుల్లోంచి, రెడ్డి భవన నిర్మాణానికి సుమారు 2025 లక్షలు కూడా మంజూరు చేశారని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల అప్పట్లో ఆ పనులు నిలిచిపోయాయని ప్రస్తుతం తిరిగి పనులు ప్రారంభించే సన్నాహాల్లో ఉండగా, స్థానిక పాలకవర్గం కక్ష సాధింపునకు పాల్పడుతోందన్నారు. కోతుల బెడద ఉందని, బతుకమ్మ పండుగకు చదును చేయాలని, బీట్ ఏర్పాటు చేయాలని కుంటి సాకులు చెబుతూ.. మా భూమిపై ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధి ముసుగులో మాకు చెందాల్సిన భూమిని కాజేయాలనే దురుద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, గ్రామంలో కబ్జాకు గురైన ఎన్నో ఇతర ప్రభుత్వ భూములను బయటకు తీసి గ్రామావసరాలకు వాడుకోవాలని సూచించారు. కానీ వాటిన్నిటిని వదిలేసి ఇదివరకే మాకు కేటాయించిన స్థలంపై పదే పదే వివాదం సృష్టించడం సరికాదన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఈ వివాదానికి శాశ్వత ముగింపు పలకాలని కోరారు.

## ఎన్‌డీవై డెవలప్‌మెంట్ కమిటీ నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/మెదక్:** మెదక్‌లోని ఎన్‌డీవై కాలనీలో కాలనీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎన్‌డీవై డెవలప్‌మెంట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా తొడంగుల సంపత్ రణదేవ్, ప్రధాన కార్యదర్శిగా మురళీమోహన్, కోశాధికారిగా మంగ భూపతిగౌడ్, ఉపాధ్యక్షులుగా అల్లం రాజయ్య, మల్లేశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కౌన్సిలర్ హరిత నర్సింగరావుతో పాటు ఎన్‌డీవై కాలనీ సభ్యులు అభినందించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గాభవాని ఉత్సవాలకు విరాళాలు సేకరణ



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో దుర్గాభవాని అమ్మవారి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం భవాని ఉత్సవ కమిటి ఆధ్వరలో గ్రామంలో విరాళాల సేకరణ చేపట్టారు. గ్రామస్థులు పార్టీలకు అతీతంగా ఉత్సవాలకు సహకరించాలని కమిటి సభ్యులు కోరారు. అనంతరం హుండి లెక్కింపు చేయగా అమ్మవారికి రూ. 17,692 నగదు రూపంలో విరాళాలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, దుర్గాభవాని ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**ప్రజాపక్షం/కొండ-పాక :** వేగంగా వెళ్తున్న కారు ముందు వెళ్తున్న టాటా ఏస్ ఆటోను ఢీకొట్టడంతో, ఆటో ముందున్న స్కూటీని ఢీకొన్న ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం నెక్సాన్ కారు నంబర్ టీఎస్ 02 ఎఫ్‌హెచ్ 9136 డ్రైవర్ కారును వేగంగా నడుపుతూ వెళ్లి ముందు వెళ్తున్న టాటా ఏస్ ఆటో నంబర్ ఎపి 20 టీసి 0408ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఆటో ముందుకు వెళ్లి, ముందు వెళ్తున్న స్కూటీ నంబర్ టీజీ 36 9663ను ఢీకొట్టింది. స్కూటీపై ప్రయాణిస్తున్న కొడకండ్ల గ్రామానికి చెందిన తుప్పతి వినయ్, తండ్రి రాములు చేతికి ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం. వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని రామర్శించిన చిట్కుల మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ తండ్రి కొత్తకాపు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆదివారం కళ్లకల్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్తకాపు చంద్రయ్య మృతికి ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. చంద్రయ్య మృతి కుటుంబానికి తీరని లోటని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో కొత్తకాపు శ్రీనివాస్ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ శ్రీనివాస్ కుటుంబానికి తోడుగా ఉంటారని ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ పరామర్శ సందర్భంగా కుటుంబ సభ్యులు మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు జొన్నజి రంగాచారి, మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి, దండుపల్లి సర్పంచ్ రాజు, నాయకులు నరేందర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్, శ్రీపాల్, బేకరీ చంద్రయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి విహెచ్ఆర్ చేయూత



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మంద మల్లయ్య ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలియడంతో విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి స్పందించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. గ్రామ సర్పంచి ఆముల పెద్ద శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబసభ్యులు మంద శేఖర్, కోల బాపులకు బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొలిపాక శరణ్య మధూకర్‌రెడ్డి, అఖిల భారత యాదవ సంఘం అంతర్గాం మండల అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బైరి సురేష్‌గౌడ్, సందనవేన సాయియాదవ్, స్టాలిన్‌లు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఇందిరమ్మ చీరల పంపిణీ



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం నగరపాలక పరిధిలోని పీకే రామయ్యకాలనీ, ఇందిరమ్మ కాలనీలలో బతుకమ్మ ఇందిరమ్మ చీరలను ఒకటో డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆదివారం మహిళలకు పంపిణి చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందజేస్తామని కార్పొరేటర్ కాలనీల ప్రజలకు తెలియజేశారు.

## మధుకర్‌జీకి 'సోమారపు' శుభాకాంక్షలు!



**ప్రజాపక్షం/రామగుండం:** బిజెపి తెలంగాణ రాష్ట్ర సంస్థాగత మంత్రిగా ఆదివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూకల మధుకర్‌జీని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆ పార్టీ రామగుండం నియోజకవర్గ నాయకులు సోమారపు లావణ్య, అరుణ్‌కుమార్‌లు తెలిపారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మధుకర్‌జీని కలిసి అభినందించినట్లు వారు తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని విధిగా చదవాలి

### ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్
### సీరతున్నబి టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ విధిగా అధ్యయనం చేసి చదవాలని అనునిత్యం మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని ప్రవక్త సూచనలను పాటించాలని మజిలీస్ తహఫూజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో మూన్ ఫంక్షన్ హాల్ లో సఫా బైతుల్ మాల్ పెద్దపల్లి అధ్యక్షుడు ముఫ్తి ఇంతియాజ్ ఖాన్ మిఫ్తాహి ఆధ్వర్యంలో నిర్వహించిన సీరతున్నబి టాలెంట్ టెస్టు పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సదస్సులో ముఫ్తి సాదిఖ్ హుస్సేన్, మౌలాన కాజిమ్ ఆల్ హాసని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ప్రవక్త జీవితాన్ని పూర్తిగా చదవాలని, సమాజంలో నేడు పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సమాజ స్థితిగతులను చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపు తీసుకెళ్లేందుకు ప్రవక్త జీవితం దోహదపడుతుందన్నారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ముఫ్తి సాదిక్ హుస్సేన్, మౌలాన కాజిమ్, మౌలాన లాయీఖుల్లా, ముఫ్తి ఇంతియాజ్ ఖాన్, ముఫ్తి షఫిక్, మౌలాన జమీల్ అహ్మద్, మౌలాన హైదర్, కలీమ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# 'బతుకమ్మ' ఘాట్ ఇలా..మహిళలు ఆడేదెలా..!



**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణంలో గత 75 ఏళ్లుగా దసరా ఉత్సవాల్లో భాగంగా పట్టణ మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని 25, 27, 28, 29, 30వ డివిజన్లకు చెందిన మహిళలు ప్రతిఏటా సద్దుల బతుకమ్మ రోజున స్థానిక జెన్‌కో ఎకాలనీలోని పెద్ద కాలువ బతుకమ్మ ఘాట్ వేదిక వద్దకు చేరుకుని సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ కాలువ నీటిలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. ఈ మేరకు రామగుండం నగరపాలక అధికారులు ప్రతియేటా ఇక్కడి బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లు చేపడుతున్నారు. కానీ, ప్రస్తుతం ఇంతవరకు ఏలాంటి ఏర్పాట్లు మొదలుపెట్టలేదు. కనీస సౌకర్యాలు కూడ కల్పించడంలేదు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు కాలువకు ఇరువైపుల మెట్ల నిర్మాణం చేపట్టలేదు. చుట్టూ చెట్లు, పొదలు దట్టంగా పెరిగాయి. కాలువ నీటిలో దిగేందుకు కూడ దారి లేదు. బతుకమ్మ ఘాట్ చుట్టూ చీకటిగా ఉంది. గతంలోగా బతుకమ్మ ఘాట్‌ను శుభ్రం చేసి, కాలువలోకి దిగేలా మెట్లు నిర్మించి, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి, మైక్ సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. బతుకమ్మ, దసరా పండుగలు సమీపిస్తుండటంతో ఇప్పటి నుంచి ఏర్పాట్ల పనులు చేపట్టాలని, బతుకమ్మ ఆడేందుకు అన్నివిధాల సదుపాయాలు కల్పించాలని నగరపాలక అధికారులను మహిళలు కోరుతున్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పరికిపండ్ల రాజలింగం మృతి

### పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకుల నివాళి



**ప్రజాపక్షం/ముత్తారం:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం తండ్రి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పరికిపండ్ల రాజలింగం (85) ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ముత్తారంలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. గత రెండు నెలలుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో పాటు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. రాజలింగం మరణవార్త తెలిసిన వెంటనే తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఫోన్ ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశంను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ముత్తారంలోని రాజలింగం నివాసానికి చేరుకుని,ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, జిల్లా కోశాధికారి కొలిపాక నగేష్,జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి అనుమాండ్ల రాజశేఖర్,సంఘ ప్రాథమిక సభ్యులు బూర్ల రాజేందర్,ఇప్పనపల్లి మధుకర్,బుదరపు సంపత్,దొంతుల సురేష్,జిల్లా మినిస్ట్రియల్ స్టాఫ్ అధ్యక్షులు రంగు రవి, సూపరిండెంట్ సురేష్, మాజీ ఎంపీవో గోవర్ధన్, పద్మశాలి సంఘం నాయకులు గూట్ల రమేష్,చిలకాని సారయ్య,చిందం సదానందం,గడ్డం విద్యాసాగర్,నల్లాల శ్రీనివాస్,తదితరులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు.

## మధుకర్‌జీకి రామగుండం నాయకుల అభినందనలు!



**ప్రజాపక్షం/అంతర్గాం :** తెలంగాణ రాష్ట్ర బిజెపి సంస్థాగత మంత్రి మధుకర్‌జీని ఆ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం వంటి అంశాలను మధుకర్‌జీ దృష్టికి తీసుకెళ్లినట్లు సంధ్యారాణి తెలిపారు. మధుకర్‌జీని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కందుల పోషం, జనగామ మండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య, మాదాసు వినయ్, అరవింద్‌లు ఉన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణకు నివాళులు



**ప్రజాపక్షం/రామగిరిః** రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరకొప్పుల సత్యనారాయణ మృతి చెందారు.ఆయన స్వగ్రామమైన సుందిళ్లలో నిర్వహించిన అంత్యక్రియల్లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని,ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొరకొప్పుల సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి, సుందిళ్ల గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరకొప్పుల తులసిరామ్ గౌడ్, ఉమ్మడి కామాన్‌పూర్ మండల మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఉమ్మడి రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, సుందిళ్ల గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,మాజీ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 'యూనివర్సల్' విద్యార్థులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** కరీంనగర్‌లో త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ సెలక్షన్ ట్రయల్స్‌లో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటీనీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి.మహీధర్, సాయి చేరిత్, సూరజ్ కుమార్‌ల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో ఎంపికైన వీరు అక్టోబర్ 4న హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సయ్యద్ అఫ్జల్, పీఈటీ కల్వల సంతోష్ విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా ప్రారంభించిన..అందని తాగునీరు!



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నగరపాలక పరిధిలోని విలేజి రామగుండం గ్రామంలో ఎన్‌టిపిసి సీఎస్సార్ నిధులతో నిర్మించిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఇటీవల ఘనంగా ప్రారంభించారు. అయితే వాటర్ ప్లాంటు నుంచి మాత్రం చుక్క నీరు కూడ ప్రజలకు అందడంలేదు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హడావిడిగా వాటర్ ప్లాంటును ప్రారంభించారని, తర్వాత తాగునీటి సరఫరాను మరిచారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఎన్‌టిపిసి వారు నిర్మాణం పూర్తి చేసి ఏడాది దాటిన ఇంకా ప్రారంభించడంలేదని తాము ప్రశ్నిస్తే ఇటీవల వాటర్ ప్లాంటును ప్రారంభించారని, మరి తాగునీరు సరఫరా చేసేందుకు ఇంకా ఎన్ని రోజులు పట్టుందంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న కొత్త వాటర్ ప్లాంటును ఉపయోగంలోకి తెచ్చి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు.

## ఐపిఎస్ వేదికగా థాంగ్–టా సమరం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** ఇండియన్ పబ్లిక్ పాఠశాల వేదికగా ఎస్‌జీఎఫ్ ఆ ధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థా యి థాంగ్‌టా మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. అండర్14, అండర్17 బాలబాలికల విభాగాల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు.పోటీలను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,కరీంనగర్ జిల్లా థాంగ్‌టా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వికాస్ కుమార్, చందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మ్యాచ్ రెఫరీలు లింగమూర్తి, గణేష్, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, కుమార్, విష్ణు, సుష్మా రెడ్డి, విజయ్, వెంకటేష్, రాకేష్, వినయ్, సత్యం, శివ, సతీష్, రణధీర్, డాకారులు పాల్గొన్నారు.